వారణాసి శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథలు - కబుర్లు



15.ఆ యుద్ధము ఎందుకు ఆగటం లేదు ? 04-06-26

ఆ యుద్ధము అంటే యుక్రెయిన్ - రష్యా యుద్ధము గురించి మాట్లాడుతున్నాను. రష్యాకు యుక్రేన్ కు 2014 నుండి ఏవో గొడవలు ఉండగా , అది feb 2022నుండి ఒక యుద్ధంగా మారింది .

ఏ దేశపు ప్రధాని / అధ్యక్షుడు అయినా తన మనస్సులో ఒక నిర్దిష్టమైన లక్ష్యం లేకుండా యుద్దానికి దిగడు అని , అలాగే ప్రంపంచ దేశాలతో చెప్పుకోవటానికి సరి ఐన కారణము అనేది ఎదో ఒకటి లేకుండా యుద్దనికి దిగరు అని కూడా మనం గుర్తుంచుకోవాలి.

రష్యా అధ్యక్షుడు పుతిన్, ఒక సారి ఒక అమెరికన్ విలేఖరికి ఇంటర్వ్యూ ఇస్తూ , “జెర్మనులతో పొత్తు పెట్టుకొని , రష్యన్లను చంపి వేసిన ఉక్రేనియన్లను సహించేది లేదని, ఉక్రేన్ లో రష్యన్లకు వ్యతిరేకంగా పని చేసే వారిని ఏరిపార వేయటమే తన లక్షం అని చెప్పుకొచ్చారు . ఈ మనోగతం తోనే అయన యుద్దానికి దిగారు అని తోచి , ఆ ఇంటర్వ్యూ లో అయన అన్న మాటలకు మూలము ఏమిటా ? అని అలోచించి ఇలా తెలుసుకున్నాను . ఆర్యులు అనే వారు ఒకనాటి రష్యా లోని భూభాగము ఐన ఈనాటి ఉక్రేన్ నుండి బయలు దేరారు అనేది శాస్త్రవేత్తలు ఎందరో ఒప్పుకున్న విషయము . దీనినిబట్టి ఉక్రేన్ భూభాగము ఆర్యులదేనని , కాబట్టి – ఆర్యులు కాని వారిని ఉక్రేన్ భూభాగము నుండి వెళ్ళ కొట్టాలని హిట్లర్ నిర్ణయించుకున్నాడు . ఇదే కారణంతో హిట్లర్ రొండో ప్రపంచ యుద్ధ సందర్భంగా June 22, 1941, రష్యా పై దాడికి వెళ్ళాడు .
రొండో ప్రపంచ యుద్ధము రోజుల నాటికి ఉక్రేన్ లో 32 నుండి 33 లక్షల మంది సాల్విక్ లు అనే ప్రజలు { వీరు ఆ నేలమీద మొదటినుండీ వున్నవారు అనగా నేటివ్ పీపుల్ } 2.7 million లమంది jews ఉండేవారు . ఈ jews అనే ప్రజలు ఉక్రేన్ కి నేటివ్ పీపుల్ కాదు . ఎప్పుడో ఒక వేయి సంవత్సరాల క్రితం యుక్రేన్ లోకి వలసలు వచ్చారు . ఇట్లా అని స్పష్టమైన చారిత్రక సాక్షాలు వున్నాయి . ఎందుకు వచ్చారు అంటే ?. క్రిస్టియన్లకు jews కి మతపరమైన శత్రుత్వాలు వున్నాయి . క్రిస్టియానిటీ వారు తమ పై పెట్టిన ఆంక్షలను తట్టుకోలేక jews జాతి వారు యుక్రెయిన్ లోకి వచ్చారు . అట్లాగే ఫ్రాన్స్ మరియూ జెర్మనీ దేశాలలోకి కూడా వలసలు పోయారు . ఉక్రేన్ లోని వచ్చిన jews ఒక మైనారిటీ గ్రూపు ప్రజలుగా మారారు ..
ఇక మొదటి ప్రపంచ యుద్ధములో - జెర్మనీ ఒడి పోవటానికి , తమ దేశంలో ప్రవేశించిన jews జాతి ప్రజలు చేసిన దేశ ద్రోహామే కారణము అని హిట్లర్ కు గట్టి నమ్మకం ఉండేది. అతిగా కలిగిన దేశాభిమానంతో రగిలి పోతున్న హిట్లరుకు, jews ఆ రకంగా బద్ద శత్రులైనారు.

రెండో ప్రపంచ యుద్ధకాలం నాటికి రష్యా భూభాగమైన యుక్రెయిన్ లో అక్కడి స్థానికులైన సాల్విక్ లు అనే జాతి ప్రజలు మరియూ వలస వచ్చిన jews అన్న ప్రజలు, మరి కొన్ని ఇతర జాతి ప్రజలూ కలిసి నివసిస్తూ వున్నారు .

నాజీ హిట్లర్ కు కొన్ని ఉద్దేశాలు ఉండేవి . అందులో ఒకటి – ఆనాటి రష్యన్ ఉక్రేన్ లో వున్న Jews అనే ప్రజలను తొలగించి అందులో ఆర్యులను అంటే తన జర్మన్ లను నింపటం . దీనికి Lebensraum అని పేరు . అనగా ఆర్యులు నివసించేందుకు అదనపు స్థలాన్ని (Living Space) కల్పించటం అని అర్ధము. రెండో ప్రపంచ యుద్ధకాలం నాటికి ఉక్రెయిన్ లో వున్న jews ని అక్కడనుండి తొలగించి {చంపి} వారి జాగాను Living Space ను ఆర్యులైన జర్మన్లకు ఇవ్వాలనేది హిట్లర్ ప్లాన్.

రెండు - Generalplan Ost: జనరల్ ప్లాన్ ost అనగా ఉక్రేన్ లో వుండే jews ప్రజలనందరినీ అక్కడనుండి ఎక్కడికో పంపి వేసి { బహుశా డెత్ లోకి} వారు ఖాళీ చేయగా వచ్చిన భూమిని జర్మన్ ప్రజలకు ఆహారాన్ని ఇచ్చే పంట భూమిగా వాడుకోవాలి అని .

Generalplan Ost: అన్న పధకం కింద, హిట్లర్ , ఉక్రేన్ ల వున్న jews ప్రజల మీద mobile killing squads ద్వారా తుపాకి కాల్పులు జరిపించాడు . దీనికి the "Holocaust by Bullets “ అని పేరు. ఈ కాల్పులలో- కేవలం రెండు రోజులలో 33771 మంది jews చనిపోయారు అని లెక్క . { పుతిన్ మాట్లాడుతున్నప్పుడు దీనిగురించి కొన్ని క్లిప్పింగ్స్ చూపించారు }

రెండో ప్రపంచ యుద్ధకాలం నాటికీ ఉక్రేన్ రష్యా లోని భూభాగము . స్వతంత్ర దేశము కాదు . కాబట్టి ఉక్రేన్ లోవున్నా ప్రజలు అందరూ , అనగా jews తో కూడా కలుపుకొని , అందరూ రష్యన్ పౌరులే. రష్యన్ పౌరులకు, ఈ jews ప్రజల పట్ల ఏ వ్యతిరేకతా , తగాదా ఉండేది కాదు .

మరి, ఉక్రేన్ లో నివాసము ఉంటూ, రష్యన్ పౌరులుగా వున్నా jews ని – జర్మనీ నుండి వచ్చిన హిట్లర్ మనుషులు ఎలా చంపగలిగారు ? అని ఆలోచిస్తే ఉక్రేన్ లోపలి నుండి జెర్మనీకి సాయం అందక పోతే అది సాధ్యం కాదు కదా అని తోస్తుంది . నిజానికి కూడా అలానే జరిగింది .

రెండో ప్రపంచ యుద్ధకాలము నాటికి ఉక్రేన్ కి స్వాతంత్ర దేశము కాదు . రష్యాలోని ఒక భూభాగము . కానీ , రష్యానుండి యుక్రెయిన్ కి స్వాతంత్రము సంపాదించి దానిని స్వతంత్ర దేశంగా చేయాలని OUN-B (Organization of Ukrainian Nationalists) అనే సంస్థ ప్రయత్నం చేస్తూ ఉండేది . వీరికింద Ukrainian Insurgent Army అనే మిలటరీ యూనిట్ ఉండేది . వీరు జెర్మనీ వచ్చి రాష్యా ని ఓడిస్తే , తమకు స్వతంత్ర దేశము లభిస్తుందన్న ఆలోచనతో జెర్మనీ వారికి స్నేహ హస్తం అందించారు - వీరు తమ స్నేహానికి సూచికగా , తమ భూభాగం లోని jews ని తొలగించి వేయటానికి జెర్మన్లకు సహకరించారు ., . దానితో జెర్మనీ వారు యుక్రెయిన్ లోని రష్యన్ పౌరులైన 33771 jews ని చంపగలిగారు . ఈ చంపివేత కేవలం రెండు రోజుల్లో జరిగింది .

పై సంఘటన చూసినపుడు , రష్యాలో ఒక భూభాగమైన ఉక్రేన్ లోనే ఉంటూ , రష్యాకు వ్యతిరేకంగా జెర్మనీ తో చేతులు కలిపిన యుక్రెయిన్ వారు మొత్తము USSR కె దేశద్రోహులు అవుతారు కదా ? అంటే ఉక్రేన్ రష్యా దేశానికి శత్రు పక్షం లో చేరినట్లే కదా ? యుక్రేనియన్లు ఇలా దే శ ద్రోహం చేయక పోతే జెర్మనీ రష్యాలోకి అడుగు పెట్టగలిగేదా ? జెర్మన్లు ఉక్రేన్ లో కాలూని, రష్యా మీద యుద్ధము చేస్తూ 15 లక్షల మంది రష్యన్లు మరణించటానికి కారణమైనారు .దీనికి భాద్యులు ఎవరు ? ఉక్రేనియన్లు కాదా ? ఇలాంటి చరిత్రకపు నేపధ్యం తో రష్యా అధ్యక్షుడు పుతిన్ యుక్రెయిన్ ని రష్యా యొక్క ముఖ్య సెత్రువుగా చూస్తూ ఉంటాడు .

కాలక్రమేణా Organization of Ukrainian Nationalists అనే పార్టీ అనేక విభాగాలుగా విడి పోయింది . ఇప్పుడు ఉక్రేన్ అధ్యక్షుడిగా ఉన్న జెలెన్స్కీ Servant of the People పార్టీ అనే దానికి నాయకుడు . ఈ పార్టీ కి Organization of Ukrainian Nationalists అనే పార్టీ లోనుండి వచ్చిన కొన్ని ముక్కల నుండి రాజకీయ సపోర్ట్ ఉందని రష్యా ఆరోపణ . ఉక్రేన్ లో వుండే రష్యన్లు , ఉక్రేన్ తిరిగి రష్యాలో ని ఒక భాగంగా మారాలని కోరుకుంటారు .

సహజంగానే, యుక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ దీన్ని వ్యతిరేకిస్తాడు .ఉక్రేన్ ని ఒక స్వతంత్ర దేశంగా చేయాలనే ఉద్దేశ్యం తో నెలకొన్న Organization of Ukrainian Nationalists అనే పార్టీ సిద్ధంతాలను ఇప్పటికీ ఆచరించే వారు - ఉక్రేన్ మళ్ళీ రష్యా లోని భూభాగము కాకుండా ఉండేదుకు గానూ జెలెన్స్కీ కి మద్దతుగా వుంటారు . ఇట్లా చూసినపుడు జెలెన్స్కీ రష్యా కు దేశద్రోహం చేసిన వారి చేతిలో ఉన్నట్లు .

జెలెన్స్కీ వెనుకాల Organization of Ukrainian Nationalists అనే పార్టీ లోని కొందరు పెద్దలు వున్నారని , వారు ఉక్రేన్ లో నివసించే రష్యన్లకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ , రష్యన్లకు తమ సొంత గడ్డ మీదనే { ఉక్రేన్ రష్యా లో భాగంగా వున్నపుడు అందులో పుట్టిన రష్యన్లకు అది సొంత గడ్డనే కదా ?} స్తానం లేకుండా చేస్తున్నారు అని ,--- Organization of Ukrainian Nationalists అనే పార్టీ వారు ఇంతకు మునుపు jews ని చంపటంలో జెర్మనీకు సహాయం చేసిన విధంగానే – ఇప్పుడు , ఉక్రేన్ లోని రష్యన్ లను ఏరి వేసేటందుకు జెలెన్స్కీకి సాయం చేస్తున్నారని పుతిన్ ఆరోపణ .

అందువల్ల యుక్రెయిన్ లో వున్న రష్యన్లకు , రష్యా మరియూ ఉక్రేన్ తిరిగి ఏకం కావటానికి వ్యతి రేకిగా వున్నా జెలెస్కీమరియూ అతని వెనుక వున్న వారిని ని గద్దె దింపే వరకూ లేదా చంపేంత వరకూ యుద్ధము ఆపేది లేదని పుతిన్ మనసులోని మాట . అందుకే యుద్ధము ఆగటం లేదు .

రచన సేకరణ వివరణ - వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

14.వాళ్ళ గొడవ

బాలవ్వా - బుజ్జవ్వా అనే వారాలు మాట్లాడుకుంటూ వున్నారు .
కండెపూడి అనే పల్లెటూరు లోని   వృద్ధ వనితలు వారు .

“ ఏమిటోది నా .. ఏంటి వాళ్ళ గొడవ ? ఏందో వినపడుతోంది ” అని
అడిగింది పాలపూరు బాలవ్వ . ఆమె దేనికీ కూడా మంచము దిగదు .

“ నా మొగుడు భద్రయ్యను ఆ శేఖరం భార్య సుభద్ర తీసుకెళ్లి
పోయిందని” మన పద్మ గొడవ పెట్టుకుంది .

“ఓరినీ పాపం కూల - ఆయనకు యాభై - దీనికి నలబై కాదంటే ?”

“అవును. వయసుల దేముందిలే . అసలే , పద్మ తన మొగుడు
భద్రయ్య ఎప్పుడు ఏ ఆడదానితో లేచి పోతాడో అన్నట్లు - మాట్లాడుద్ది”

“ అనుకున్నంతా అయ్యిందా ఏంటి ?”

“ అయినట్లు గా నే వుంది ?”

”“ మరి సుభద్ర మొగడు శేఖరం ఏమంటాడు ?’

“మా ఆవిడా మీ ఆయన్ను తీసుకెళ్లటం కాదు . మీ ఆయనే మా
ఆవిడను తీసుకెళ్లాడు “ అని ఎదురు వాదానికి దిగాడు .చివరికి పెద్ద
గొడవగా మారింది . పంచాయతీ కి దిగారు ”

“మరి పంచాయితీ పెద్దలేమన్నారు?”

“చని పోయిన సమయాన్ని బట్టి చూస్తే - సుభద్ర నే భద్రయ్య కన్నా రెండు నిమిషాల ముందు చని పోయింది కాబట్టి - సుభద్రనే భద్రయ్యను తీసుకు పోయిందన్నారు”

“మరి తగాదా ఒడిసి పోయినట్లేగా ? ఇంకా ఏంటి లొల్లి ?”

“ సుభద్ర మొగుడు శేఖరం అందుకు ఒప్పుకోక - కర్మ కాండలు చేయించటానికి వచ్చిన పంతులయ్యగారిని జడ్జిమెంట్ నిర్ణయం చేయమన్నాడు . అయన పంచాంగం చూసి - పంచాంగం ప్రకారం , భద్రయ్య నే ముందు చనిపోయినట్లు , సుభద్రనే తరువాత చనిపోయినట్లు కాల నిర్ణయం చేసాడు . కాబట్టి - భద్రయ్యనే సుభద్రను తీసుకు పోయినట్లు “ అన్నాడు .

ఎవెర్నో ఒకర్ని తీసుకెళ్లకుండా శవం ఒంటరిగా పోదు అనే నమ్మకం పల్లె టూర్ల లో బాగా ఉంటుంది . ఈ నమ్మకానికి తగ్గట్లు ఒక కోడిని శవం పాడెకు కట్టటం అనే ఆచారం కూడా అమలు జరుపుతారు . అట్లా గా ఈ కథ జరిగిందంటే నమ్మండి . ఒకరి వెనుకగా ఒకరు ఒకే సారి ఇద్దరూ చని పోయారు కాబట్టి - ఎవరిని ఎవరు తీసుకు పోయార నే విషయము నుండి లేచిన ఓ పల్లె టూరి గొడవ నుండీ ఈ కథ పుట్టింది . శ్రీ శ్రీ గారన్నట్లు కాదేదీ కధకు అనర్హం.?

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

13.తల్లి తీర్పు   **01-06-26**

మా తల్లి గారి పేరు సావిత్రి .పుట్టింటి వారి ఇంటిపేరు పాకాల . ఒకనాడు మా ధరణికోట పెద్దమా వచ్చి, మా అమ్మకు బొట్టు పెట్టి , పండూ తాంబూలం ఇచ్చింది . ఆ పండు పెద్ద బంగిన పల్లి మామిడి పండు. ఇవాళ నన్ను చెప్పమంటే , పిల్లలు గల స్త్రీకి పండు

ఇచ్చేటపుడు వన్ ప్లస్ ఆమెపిల్లలు అని లెక్క వేసుకొని , బొట్టు పెట్టి పండ్లు ఇవ్వాలని చెపుతాను . మా పెద్దమా అన్నపూర్ణమ్మ గారు నిస్సంతు . మంచి స్తోమత కలదే . కానీ చెప్పే వారు ఎవరూ లేకనే ఆమె ఒకే ఒక్క పండు మా అమ్మ చేతిలో పెట్టి పోయినది అనుకోవాలి .

పండు వున్నది కాబట్టి అది పిల్లలకు " అని మా అమ్మ ఫీల్ ఐ కత్తి పీట ముందర వేసుకొని కూర్చుంది . మేము నలుగురు పిల్లలం చుట్టూ చేరాము ,
ఒక మామిడి కాయను కోసి పిల్లలకునాలుగు సమాన వాటాలు వేయటం ఎంత కష్టమో - నలుగురు పిల్లలని కన్న తల్లులకు మాత్రమే తెలుస్తుంది .

వాటాలు సరిగా లేవని , ఒకరికి పెద్ద ముక్క వచ్చిందని మేము పిల్లలం గొడవకు దిగాము . తనకోసము అన్నట్లు ఓ పక్కన పెట్టుకున్న మామిడి టెంకెను తీసి మా అమ్మ దానికి బోడిగుండుకొట్టి , ఆముక్కలు మాకు పెట్టి
ఆ మామిడికాయ పంపకాలు మాకు ఆమోద యోగ్యము అయ్యేట్లు చూసింది. ఇదే సమయంలో ఆమె తినటానికి తనకంటూ ఏమీ లేకుండా కోల్పోయింది కూడా .

తల్లులు , తండ్రులూ , తాము కోల్పోతూ , తమ తీర్పు మనకు ఆమోదయోగ్యము అయ్యేట్లు చూసుకుంటారు . అనేక కోర్కెలను వదిలేసుకుంటూ మనకు చదువు చెప్పిస్తారు, కోరిన బట్టలు కొనిపెడ తారు, సినిమాకి డబ్బులిస్తారు .అయినా కానీ మనము వారి తీర్పును తప్పుబడుతూనే ఉంటాము .

మనము పెద్దవారమై , మనపిల్లలు మనకన్నా పెద్దవారై , మనమీద తీర్పు లిచ్చే రోజులొస్తాయి , మన తల్లి తండ్రులు ఇచ్చిన తీర్పులలోని గొప్పతనము ఏమిటో అప్పుడు మనకు తెలుస్తుంది. మన తల్లి తండ్రి ఏ మనపాలిట కడపటి తీర్పరిగా వుండాలని మనకు ఎప్పుడో ఒకప్పుడు మళ్ళీ కోరిక కలుగుతుంది .కానీ వారు అప్పటికె దివంగతులై వుంటారు . వాళ్ళు ఇచ్చిన లాంటి మంచి తీర్పులు మళ్ళీ లభించకుండానే జీవితం ముగింపుకొస్తుంది .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత రచన .

12 "లంగా వోణి నేటితో రద్దయి పోనీ"

"లంగా వోణి నేటితో రద్దయి పోనీ" అనే రస భరితమైన పాత పాట వింటూ " లంగా ఓణీ రద్దయిపోతే , ఏమవుతుంది ? అని ఆలోచిస్తే,, ఆ ఏమవుతుంది ఆపిల్ల , ఆ రొండిటీ

కలగలుపు ఐన చీరలో కనపడి మరింత కవ్విస్తుంది , కవిత్వాలు రాయిస్తుంది" అని ఆకాశ వాణి వినపడింది .

" ఇదిగోనోయీ నాకు ఇట్లవినపడింది " అని , నా అనుంగు మిత్రుడైన పారంకుశానికి చెప్పను . అతడు ఓ పెద్ద ఫార్మ సూటికల్ కంపెనీకి మేనేజర్.

"లంగా ఓణీ రద్దయి పోనీ " అనే పాట తరువాత ఎవరికీ ఏమి లబ్ది జరిగిందో మనము చెప్పలేము కానీ – లంగా ఓణీ రద్దయి పోవటం అనే కాన్సెప్ట్ మీద మా కంపెనీలు కోట్ల రూపాయలు లాభం పొందుతాయి అని నీకు తెలుసా ?" అని పరాంకుశం అడిగాడు .

అతడే ఇలా చెప్పాడు "ఇంతకు ముందు లంగా ఓణీ లాగ ఏ ముందుకు ఆయా మందు విడివిడిగా తయారు చేసేవాళ్లము . "ఎపుడు ఇవే మందులా ? అని మీకు మీకు అనిపిస్తూ ఉండటం వాళ్ళ మా ఫార్మసూటికల్ కంపెనీలు , లంగా ఓణీని రద్దు చేసి , రొండు మందులనో, మూడు మందులనో కలిపి చీరలాంటి మందులను తయారు చేయటం మొదలుపెట్టాము . చీరను వేలాది డిజైన్ లలో వందలాది పేర్లతో, మీ టెస్టుకు తగ్గట్లు తయారు చేయవచ్చు. మీరు మీకు నచ్చిన చీరకు వారు చెప్పినంత ధర ఇచ్చి కొన్నట్లు , మీరు మా మందులు కొంటారు . మాకు డబ్బుల వర్షం కురిపిస్తారు "

అదీ నిజమే .కొత్తగా మార్కెట్లో కి వచ్చే బట్టల సబ్బులు , క్లీనింగ్ లిక్విడ్ లు , అంట్ల సబ్బులు, లంగా ఓణీలు రద్దు చేసుకోండి అని మనకు ప్రకటిస్తాయి.

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ .

11.క్యాటరింగ్ వాడిపై కచ్చ సాధింపు **..**

కల్యాణ మండపంలో పెళ్లి అవుతున్నది . ఇంకో పక్క ఆ పెళ్లి తాలూకూ విందు అవుతూ వుంది . నేను ఆ విందులో వున్నాను .

ఇంతకు ముందు ఇట్లాంటి పెళ్లి విందులో ఓ కేర్ క్యాటరింగ్ అయన అరా కోరగా పెట్టి నా పొట్ట మాడ్చాడు . అనుకోని నేను క్యాటరింగ్ వాళ్ళ మీద ఎదో తెలియని కచ్చతో వుంటాను .

మా సందులో వుండే ఒకాయన ఇలాంటి విందులకు క్యాటరింగు చేస్తూ ఉంటాడు . ఎందెందు చూసిన అందందే కలడు అన్నట్లు ఈ పెళ్ళి క్యాటరింగ్ కూడా అయనదే . ఇంతకుముందు ఇలాంటిదే ఎదో విందులో అయన నన్ను చూసి కూడా చూడనట్లు , ఒకే సందులో వుండే వాళ్ళం కదా? ఆనే కనీస గౌరవము నాకు ఇచ్చి , నాక్కొంచెం ఎక్స్ట్రా గా వడ్డన జరిగేటట్లు

చూడకుండా వెళ్ళిపోయాడు .అప్పుడు నాకడుపు లాలి నేనెంతో హర్ట్ అయినాను . ఆ కచ్చా నామనసులో ఇంకా అట్లనే వుంది .

ఈ క్యాటింగ్ చేసినాయన నావైపు వచ్చినపుడు " ఏమండీ .. మీరు మాగ్జిమమ్ ఫది గ్రాములకు మించి వడ్డించరు కదా. ఇప్పుడేమిటి ఒక్కోటి 100 గ్రాములు పైగా వేస్తున్నారు " అని అడిగాను - నా మనస్సు లో ఏమి వున్నదో బయట పడకుండా .

" ఆ ఏముదండీ .. 500 మందికి కేటరింగ్ చెప్పారు . 800 మందికి వడ్డించరవాల్సి వచ్చు అనుకుంటూ మొదలు పెట్టాము . తీరా చూస్తే 300 మంది దాటేటట్లు లేదు . అందుకని వడ్డించే క్వాన్టిటీ పెంచాము. పదార్థాలు మిగిలిపోతే , పెళ్లికూతురు తండ్రి " మీరు సరిగ్గా పెట్టలేదు .. వాళ్ళు తినలేదు అని మా మీద నిందలేస్తారు. మమ్మల్ని కేకలేస్తాడు . మీకు విస్తర్ల నిండా వడ్డిస్తే –. మీరు తిన్నంత తిని మిగతాది పారేస్తే తప్పు మా మీదగా కాకుండా మీ తినలేని తనం మీద పోతుంది గదా అని ఇట్లా డబల్ త్రిబుల్ గా క్వాన్టిటి వడ్డిస్తున్నాము ."

" ఇక్కడకూడా మొదట్లో సరిగ్గా వడ్డించకుండా మొదటిగా తిన్న వాళ్ళ ముడ్డి మాడ్చి - ఇప్పుడు ఆ తప్పు మా నెత్తిన వేయాలని చూసున్నావు అంతేకదా ? మీ పని చెబుతాను ఉండరా ముండాకొడుకా "అని నేను మనస్సులో నే అనుకున్నాను. .

ఈ బంతిలో 50 మంది మీ కూచుని వున్నాము . అందరామూ బీరకాయ పీచు బంధువులమే . నెం అందరితో క్విక్ క్విక్ గా , మంతనాలు చేసాను . అప్పుడు మేము, వాళ్ళు పెట్టినంత పెట్టించుకుని, ఇంకా మరికొంచెము పెట్టించుకుని అన్నానికి పప్పు పప్పు కూరలు సాంబారు వంటి వి, ఏవిపడితే అవి ,జాస్తిగా కలిపి, రుచి చూడకుండానే పక్కకు తోసేసాము .

బాగా అలోచించి చూడండి .. వాళ్ళు పెట్టిందాట్లో నుండి మనకు కావాల్సినంత వరకే తిని మిగతాది వదిలేస్తే ఆ తప్పు మనదౌతుంది . ఎవరైనా పెద్దమనిషి వచ్చి అంతంత వేస్టు చేయటానికి మీకు బుద్దీ జ్ఞ్యానం లేదా అని మనను కోప్పడవచ్చు కూడా . అన్నంలోకి అన్నీ కలిపి పక్కకు తోసేస్తే " పాపం తిందామని కలుపుకున్నారు . రుచి పచి లేక తినలేక పక్కకు పెట్టేసారు.వాళ్ళ తప్పేముంది ?ఈ కేటరింగ్ వాళ్ళను అనాలి . వాళ్ళు నాశనం గానూ " అని క్యాటరింగ్ వాళ్లనే తప్పు పడతారు. ఇప్పుడు సీను రివర్సు ఐ తప్పు మా నెత్తి మీదనుండి పోయి, తిరిగి కాట్రింగ్ వాడి వారి నెత్తినే పడుతుంది .

ఇంతకు ముందు ఎప్పుడో ఈ క్యాటరింగ్ వాళ్ళ వలన మీకు ముడ్డి కాలి వుంది అనుకోండి , మీకు వారిమీద ఏదన్నా కచ్చే తీర్చుకోవాలని వున్నది అనుకోండి .. అపుడు మీరు కూడా ఇట్లాగే కచ్చా తీర్చుకోవచ్చు . సరేనా ..

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ .

THIS STORY ALREADY GORT 379 READERS

10 హెల్మెట్ లో పెధవ **26-05-26**

“ఇదుగో ఆ హెల్మెట్ పెట్టుకో వద్దు ” అన్నది అమ్మాయి .

అబ్బాయి మీసం మెలిసినట్లు ఫోజు ఇచ్చి “ఓకే .. దారిలో పోలీసులు తగలరు. తగిలినా సరే మాకు బోలెడంత పొలిటికల్ సర్కిల్ వుంది . వాళ్లకు దొరక్కుండా జంక్షన్స్ దాటి పోగల తాను . ఎట్టాగైనా సరే పో . తగిలారా అంటే చెలానా కట్టేస్తాను . డబ్బులంటే మనకేమీ లెక్కలేదు . అయినా కానీ “నువ్వేమిటి? సాధారణంగా అయితే అమ్మాయిలు తమ ప్రియుడికి హెల్మెట్ పెట్టి , తాము హెల్మెట్ పెట్టుకొని తాము ఎవరైంది ఎవరికీ తెలియకుండా తిరగలి అనుకుంటూ వుంటారు .నువ్ డిఫరెంట్ గా వున్నావు “

“ ఓరి నాయనా న నీలాంటి వాళ్లకు చెప్పలేక నాకు చావు అవుతోంది . నీముఖము నాముఖము నాకు తెలిసిన వాళ్లకు కనపడినప్పుడు “ ఈ పిల్లేందిరా ? ఈ పెధవతో తిరుగుతున్నది ? అంటారు .మా ఇంట్లో తెలిసినాక మా వాళ్ళు కూడా ఆ పెధవ ఎవ్వడు అనే అనే అడుగుతారు ?. ఎవరూ కూడా నిన్ను “పెధవ” అన కుండా , ఎవరు ఆ “సర్” “ఐఎ ఎస్ నా” “ ఐ పీ ఎస్ నా” , సాఫ్ట్ వేరా, మిలియనీరా ? అని అడిగారనుకో నీతో ఫ్రెండ్షిప్ లో ఇంకో అడుగు ముందుకేస్తాను . పెళ్లికూడా చేసుకుంటానేమో . నువ్వు పెధవ్వి కావు అని నిరూపంచుకొనే చాన్సు నీకు ఇద్దామని, నేను పెధవను ప్రేమించటం లేదని నిర్ధారించుకోటానికి — పబ్లిక్ ఒపీనియన్ తీసుకుందామని నీకు హెల్మెట్ వద్దంటున్నాను “

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కధ

9.పాలు – ప్రవచనం **25-05-26**

ప్రవచనం చెప్పే ఆయన ఉంటాడు . పాలు తాగితే మంచిది అన్నట్లు, మంచి మాటలు వింటే మీకే మంచిది అన్నట్లు ఎదో చెబుతూ ఉంటాడు . పాలు తాగటం మంచిది అని చెబితే ముంచుకు పోయేదేమీ లేదన్నట్లు - ఇందులో నాకొచ్చిన రిస్క్ ఏమీ లేదు అన్న ఉద్దేశ్యం తో అయన చెప్పుకు పోతూ ఉంటాడు .

ప్రవచనం వినే వారు కూడా పాలు తాగటం మంచి , పాలు తాగితే ఏదన్నా చక్కబడేది ఏదన్నా ఉంటే అది కాస్తా చక్క పడుతుంది అనుకున్నట్లు , ఎదో వింటూ ఉంటారు .

పాలు తాగటం ఒక్కటే జీవితానికి మొత్తానికి పనికి వచ్చే పని కాదని, అవకాయకు నోరు గుంజుతుందని , చెప్పే ఆయనకూ తెలుసు విసే ఆయనకూ తెలుసు . ఇద్దరూ కూడా కాసేపు పాల పని పట్టి, ఎవరిదారిన వారు వెళ్లి , మూడు తరాలకు సరిపోనూ సంపాదించే పనిలో పడతారు.ఆవకాయ లైఫ్ స్టయిలులోనే -హాట్ డ్రింక్స్ లోనే జన్మ సార్ధకత ఉందని ఇరు పక్షాల వారికి నమ్మకంగా తెల్సు .

టీవీ ల వాళ్ళ దృష్టిలో ప్రవచనం చెప్పే సారూ ఫ్రిజ్జులో పెట్టిన పాల ప్యాకెట్ వంటి వాడు .ప్యాకెట్ ను ఎప్పుడు కావాలంటే అప్పుడు బయటికి తీసి , టీ కాఫీ , పాయసం చేసుకున్నట్లు , టీవీ ల వాళ్ళు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఓ ప్రవచనాన్ని బయటకు తీసి – జనం కోసం పండగా పబ్బము , కాలక్షేపము సృష్టిస్తారు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ స్వంత రచన

8. సింగల్ టీ- సింగల్ మ్యారేజీ **25-05-26**

మీరూ నేను కలిసి టీ కి వెళ్ళాము అనుకోండి i . టీ స్టాల్ రాంగానే నేను ఒక అడుగు ముందు కేసి " సింగిల్ టీ " అన్నాను . అంటే మీ చావుకు మిమ్మల్ని వదిలేసాను పొమ్మన్నట్లు . ఎందుకిట్లా చేశాను అనుకుంటే - నాకేమీ నైతిక బంధనాలు వద్దు నేను ఈకాలం మనిషిని అని చెప్పటానికి అట్లా చేసాను. మేము నవనాగరికులము అని చెప్పుకోవటానికి మనుషులు ఎదో ఒక ట్రెండ్ నడిపిస్తూ వుంటారు . అందులో ఇది అనుకోవటమే .

దేముడు స్త్రీ పురుషులను సృష్టించి మీరిద్దరూ భాద్యతను పంచుకోండి , చేతిలో చేయి వేసుకొని నడవండి, మీకు మరుసటి తరాన్ని సృష్టి చేయండి అని చెప్పాడు .ఇదొక అపురూపమైన భాద్యత . బాధ్యతలకు దడవటం ఇప్పటి ఇంకో ట్రెండు . సంసారం భాద్యతలు వద్దు పెళ్లి వద్దు అని కోరుకునే వారిని స్త్రీ పురుషులు ఇద్దరిలో చూస్తాము . వీరు సంసారం లో ఎదురయ్యే సుడిగుండాలను చూసి , సంసారం అనే నౌక చుక్కానీ ని చేపట్టటానికి , ఆ నౌకకు తెడ్డు వేయటానికి వెనుకాడి పెళ్లి వద్దు అనుకున్నారు అనుకుందాము .

ఇప్పుడు లేటెస్ట్ గా జపానులో " సింగల్ మ్యారేజెస్" అనే ట్రెండ్ నడుస్తోంది . మొగుడు అంటే మనకు స్వేచ్ఛ లేకుండా చేసే ముండా వాడు., పిల్లల్ని మన ముఖాన పారేసి , వీళ్ళకి వండి పెట్టి ముడ్లు కడుగుతూ వుండు అని మన మీద ఆజ్ఞలు పెడతాడు . వాడు మనకెందుకు ? వాడు మనకు వద్దు. వాడు మనకు వద్దు అనుకున్నపుడు - వాడ్ని మన నెత్తి మీదకు ఎక్కించే ఆ పెళ్లి మాత్రం మనకెందుకు ? అన్న ఈ ఆలోచన అక్కడ యువతులతో పెరిగి పోతోంది .

ఇద్దరమూ కలిసిపెళ్లి , మనం మనకోసం మనం సింగిల్ టీ చెప్పుకున్నట్లు - జపానులోని ఆడ పోరీలు- బాయ్ ఫ్రెండ్తో ఎన్నిరకాలుగా కాలక్షేపం చేసిన గానీ పెళ్లి విషయానికి వచ్చేసరికి " సింగల్ పెళ్లి " అంటున్నారు . ఈ సింగల్ పెళ్లి అంటే పెళ్ళికొడుకు లేని పెళ్లి సంబరం . ఈ సింగల్ పెళ్లి చేసే సంస్థల వారికి ఇంత అని డబ్బు కడితే, వారు అమ్మాయిని పెళ్లికూతురిని చేసి, పెద్ద మహా రాణిని తీసుకెళ్లినట్లు అమ్మాయిని ఊరేగింపుగా కల్యాణ మండపానికి తీసుకు పోయి తాళి కట్టటం తప్ప మిగతా తతంగం అంతా చేయిస్తారు .ఈ మొత్తం తతంగంలో పెళ్లి కొడుకు అనేవాడి నీడకూడా వుండదు . ఈ పెళ్ళిలో పెళ్లి కూతుర్ని వెయ్యిన్నొక్క ఫోటోలు తీసి - అవి పెట్టి పెళ్లి ఆల్బమ్ తయారు చేసి ఇస్తారు .

అమ్మాయి ఆ ఫోటో ఆల్బమ్ చూసుకొని ,"పెళ్లి కూతురుగా నేను ఎంత అందంగా ఉన్నానో ?" నా అందం చూసి ఎంత అబ్బుర పడ్డారో అని వూహించుకోవటానికి ఆలంబనగా ఉంటుంది .

నిజంగా పెళ్లి చేసుకున్నా గానీ, ఆడవాళ్లకు సంతోషించటానికి ఇంతకు మించి { అంటే ఎంత వయసు వచ్చినా వాళ్ళను చూసి వాళ్ళే మురిసి పోవటం మించి } ఇంకేముంటుంది ? అందుకని జపాన్ లోని యువతులు తమ పెళ్లి ఫోటో ఆల్బం చూసుకుంటూ తమకు పెళ్ళైనట్లు ఊహించేసు కుంటున్నారు అంతటితో ముగించేస్తున్నారు .పెళ్లి అయ్యిందా అంటే "సింగల్ పెళ్లి చేసుకున్నానని చెప్పేస్తున్నారు . ఈ పిల్ల వెంట పడిన పిల్ల గాడు " నా పిల్ల సింగల్ టీ చెప్పుకున్నది . మానవత్వమనేదే మంట కలిసి పోయింది ,నా తరువాత ఎవరు ? " అని ఏడుస్తున్నాడుట .ఏతా వాతా ఇట్లా గూడా జపానులోని జనాభా పెరుగుదల స్థాయి కనిష్ఠానికి పడి పోతున్నది.

ఇక మనసంగతికి వస్తే- మనము, సింగల్ టీ కి, సింగల్ మదర్స్కు అలవాటు పడినట్లు తొందరలోనే సింగల్ మ్యా రేజెస్ కూడా అలవాటు పడతాము .మ్యారేజి ఈవెంట్లు చేసేవారు అది కూడా అలవాటు చేస్తారు .
"ఎప్పుడో పెళ్లి దాకా ఆగటం దేనికి ? ఇప్పుడే వయసులో ఉండగానే సింగల్ పెళ్లి చేసుకొని ఆల్బం తీయించుకోండి అని చెప్పి ఓపిస్తారు . ఇకముందు మన దేశపు ఆడ పిల్ల కూడా పెళ్ళికూతురిలా అలంకరింపించుకొని , ఫోటో షూట్ చేయించుకొని - నా పెళ్లి అయిపోయింది అని ఫీల్ అవచ్చు . అబ్బాయిలు ఆ వీడియోలు చూసి నాకింక పెళ్లికాదు అని శోకాలు పెట్టవచ్చు

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత రచన -

ఈ సింగిల్ పెళ్లి అన్నది పరమ నిజము . బి బి సి వారు దీని గురించి ఓ వార్తా కధనాన్ని ఇచ్చారు . తాళి లేని పెళ్లి ఏమి పెళ్లి అని మన స్త్రీ జనులు ఆందోళన పడవచ్చు . ఈ పెళ్ళిలో "

పెళ్లి కూతురు ఒక తాళిని తనకు తానుగా మెడలో వేసుకొని తన పెళ్ళికి ముగింపు పలుకుతుంది . ఈ పెళ్లి ఇప్పటివరకూ ఆడవారే చేసుకున్నారు . ఇందులో మొగవారు వివక్షకు గురి అయినారు . దీనికి సోలో మ్యారేజీ అని sologamy అని పేర్లు .

7. శ్రీ కృష్ణ లీలలు   **24-05-26**

పొన్నపల్లి పున్నమ్మ గారు పోతన భాగవతము చదువుతూ తన్మయత్వంలో వుంది .ఇంతలో కోడలు వచ్చింది . కోడలు అసలు పేరు ఎదో ఉంటే అది తీసి పారేసి “రుక్మిణి” అనే పేరుపెట్టేసింది పున్నమ్మ గారు . ఇంతే కాకుండా రొండు ఆవులు కొనితెచ్చి ,ఒక పాలేరును పెట్టి ,రుక్మిణి ఏ   ఆ ఆవుల పాల తో చల్లలు చేసి ,తనకు పోసే ఏర్పాట్లు చేసుకుంది.
పున్నమ్మ గారి పేరునవున్న
నాలుగెకరాల పంట భూమి , ఆమె వంటి మీద ఉన్న పావుకిలో బంగారం తనకు వచ్చేది ఉందని రుక్మిణికూడా అత్తగారిని , బీహార్ వాడు కష్టాన్ని భరించుతూ వున్నట్లుగా భరించుతూ వున్నది .కవ్వం తిప్పి తిప్పి నడుము నలిగిపోయిన రుక్మిణి అత్తా పున్నమ్మ వద్దకు వచ్చింది ..

“అత్త మా .. కృష్ణుని లీలలు అనేకం కదా ?”

“అవునే “

“అత్త మా .. కృష్ణుని లీలలు ఊహా తీతం కదా ?”

“అవునే “

“అత్త మా .. కృష్ణుని లీలలన్నింటికీ ఎదో పరమార్ధం వుండి తీరుతుంది కదా?”

“అవునే అవును ..”

“ కృష్ణుడు ఇందు కలడు దు అందు లేడు అని సందేహం వలదు కదా ?”

“ అవునే అవును . ఇప్పటిదాకా అడిగిన దానికి ఇక ముందు అడగపోయే దానికి అంతకీ — అవును అవును .అవును కానీ ఏమిటి సంగతి ?’

“ ఏంటంటే - చల్ల చిలికే కవ్వం లో వున్నా శ్రీ కృష్ణుల వారు వారం రోజులుగా కుండలోని సగం చల్లను తాగి వేస్తున్నారు . వారు వదిలి వేసిన చల్లని మీరు తాగుతూ వున్నారు . అది మహా ప్రసాదమే కదా ?

“ పిల్లి తాగి వదిలివేసిన చల్లను నాకు పోస్తున్నావటే. నీ మహాప్రసాదము పాడు గాను . ఏమి వ్యాధి వచ్చి చ స్తానో ఏమిటో ?” ఇంతకీ నీ కన్ను నా బంగారం మీద పడ్డట్లు వున్నది “

మనలో మనము అనుకుందాము . రుక్మిణి అంటే ఎవరూ ? శ్రీ కృష్ణుల వారిని పూరాగా నమ్మిన మగువ. ఆమెకు శ్రీకృష్ణుల వారి మహిమలు మీద ఎంత నమ్మకము వున్నదో , ఈ మాత్రానికే అత్త చచ్చేదీ లేదు ఆ బంగారము నాకు వచ్చేదీ లేదు అనికూడా అంతే నమ్మకం వున్నాది .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

6.ఉప్మా పెసరట్టూ పేరు పడినవి .. 23-05-26

నిఖార్సైన పెసర పిండి తో అట్టు వేసి - దాని మీద అల్లం పచ్చి మిర్చి జీలకు చల్లి, ఆ ఆట్టును నెయ్యితో కాల్చితే వచ్చేదే స్వర్గము .

ఫది రూపాయలకు పావుకిలో బొంబాయి రవ్వ తెచ్చి దానికి 100 గ్రాముల నెయ్యి 100 గ్రాముల జీడీపప్పు .కరివేపాకు తిరగమోత , పచ్చి మిర్చి వేసి చేయగా వచ్చిన ఉప్మా– స్వర్గము పైమెట్టు పైవున్న మరొక స్వర్గము .

స్వర్గము లాంటి ఇంటిలోనే ఉంటూ స్వర్గం కోసం కలలు క నే వారు పైరకంగా ఉండే ఉప్మా ను, పెసరట్టు ను కోరుకుంటారని వేరే చెప్పక్కరలేదు .

ఉప్మా పెసరట్టు తో నా మనసు దోచిన హోటల్ ఆమె ఒకరు వున్నది . ఆమె పేరు ఉమా - నా దృష్టిలో ఆమె గొప్ప ఉప్మా కు సృష్టికర్త .

“ఎప్పటి లాగే ఓ ఉప్మా పెసరట్టు” అని ఆమెతో అన్నాను .

“ఇవాళ ఉప్మా లేదు . కోడలు లేవటం లేదు “

“ దానికి దీనికి ఏమిటి సంభందం?”

“కోడలు కాపురానికి రాంగానే అట్టు నాది అని ఉపమా ఆమెది అని వేరు పడ్డాము . అచ్చం అట్టు మీద ఎన్ని డబ్బులు వస్తే అన్నీ నావే . అట్టు లో ఉపమా పడ్డప్పుడు అందులోని డబ్బులు చెరిసగం అని పంపకాలు చేసుకొని వేరు కాపురం పెట్టుకున్నాము . ఇవాళ కోడలు ఉప్మా చేయటానికి బద్ధకించింది .ఉప్మా ని కోడలికి వేరు చేసి ఇచ్చే సాను కాబట్టి నేను ఉప్మా జోలికి పోను “

“ అయితే ఇన్నాళ్లుగా ఈ ఉప్మా అంతా కోడలి తయారీనా ? చిన్నపిల్లే అయినా అమోఘంగా చేస్తుంది “

“ కాబట్టి నన్ను “ఉమా” అని పిలవటానికి బదులు “ఉప్మా” అని పిలవటం మానేస్తారా బావ గారూ ?”

“ నిస్సంకోచంగా .. నీకోడలిలా నాకోడలు కూడా ఉప్మా చేస్తే ఇక ఇటు వంక కూడా చూడనే ఉప్మా.”

మరదలు హోటల్ కి ఓనర్ ఐ ఉండటం, ఆమె ను నేను ఉప్మా అని పిలిస్తే
ఆమె ముసిముసిగా నవ్వుకోవటం వా గురించి మల్లాది రామకృష్ణ శాస్త్రి గారు ఏమంటారో ?

వారణాసి శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ

5. మామ **VS** మేనమామ …   **22-05-26**

మా ఆఫీసర్ గారి దెగ్గరికెళ్ళి చేతులు పిసుక్కుంటూ నుంచున్నాను . ఇట్లా   ఎందు కోసం చేస్తామో వుద్యోగం చేసుకుంటూ బ్రతికే వాళ్లందరికీ తెలుసు . సెలవు కోసం అడగటానికి మనసు పడుతున్న యాతన ను విజువల్ గా చూపించటానికి అట్లా చేస్తాము .

అయన ఒక పావు గంట పాటు నన్ను నిలబెట్టి - “అయితే కూచోండి” అన్నాడు
అని “అయితే ఎవరు చనిపోయారంటారు ? “ అన్నాడు . ఇప్పటి దాకా నేనేమి చెప్పలేదు . నేను ఎవరినో చంపేసి సెలవు కోసం వచ్చానని ఆయనే కరెక్ట్ గా ఊహించాడు .

“మామ చని పోయడండి “

“ మేన మామ చావుకు అంత వేల్యూ ఉండదు . ఒక్క పూట పేర్మిష్షన్ ఇస్తాను.”

" మేనమామ అంటే అచ్చం మేనమామ కాదండీ .. పిల్లనిచ్చిన మామ కూడా"

"అలాగా .. అయితే మీకు సెలవు ఇవ్వాల్సిందే . తన తండ్రి మరణిస్తే మీరు సెలవు పెట్టి వచ్చి నిలబడలేదని మీ ఆవిడా మిమ్మల్ని ఎంతైనా కొట్టొచ్చు, ఎన్నైనా తిట్టొచ్చు. అది కాక పోయినా "మీకు సెలవు ఇవ్వని ఆ మేనేజర్ వెధవ ఎవడండీ ?" అని అడిగి మరీ, నా పేరు తెలుసుకొని .. నాపేరుపెట్టి నానా తిట్లు తిడుతుంది . ఎదో ఒక్కరోజుతో వదిలేస్తుంది అనుకోకుండా , వాళ్ళ నాన్నచనిపోయినాడని గుర్తుకు వచ్చిన ప్రతి సారీ , మీరు వాళ్ళ నాన్న జీవం పక్కన నిలబడలేదని అందుకు కారణం నేనేనని గుర్తుకు వచ్చిన ప్రతి సారీ , నాకు తిట్ల దండకం చదివి నానా శాపాలు శాపనార్థాలు పెడుతుంది . అందుకని ఎన్ని రోజులు సెలవు కావాలో అన్ని రోజులూ తీసుకొని వెళ్లి రండి "

"చాలా థాంక్స్ అండీ "

" దానికేముందిలే . నేను గుమస్తాగా వున్నపుడు మా మేనేజర్ తో "మా మామగారు చనిపోయినాడు " అని ఎంత మొత్తుకున్నా సెలవు ఇవ్వలేదు . అప్పటి నుండీ మా ఆవిడ నన్ను మా మేనేజెర్ని , కలిపి కలిపి, విడదీసి విడదీసి, తిట్టని రోజులేదు. అందుకని ఎవరైనా వచ్చి "మా మామ గారు చనిపోయినాడంటే సెలవు ఇయ్యాల్సిందే అనే రూల్ పెట్టుకున్నాను"

" అవును సారూ .. మేనమామలు అంటూ ఉంటే .. అయన పిల్లను మనకివ్వక పోతే .. ఆయనకే వేల్యూ లేదని, మేన మామ ముందు మామ గారే గొప్పవాడని నేనుకూడా ఒప్పుకుంటాను సార్. రొండు, లేదంటే మూడు రోజుల్లో వచ్చేస్తాను సార్ "

వారాణసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

4.దోమల సబ్బు **20-05-26**

మా ఫాన్సీ షాప్ అయన , నాతో "దోమల సబ్బు" అని " మార్కెట్లోకి వచ్చిందండి , మీరు దాన్నికొని , వాడి , నాకు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలి. మీరు చెప్పేదే వాళ్లకు చెప్పి, వాళ్ళు మిమ్ములని మెచ్చి ఏదన్నా గిఫిట్ ఇస్తే అది మీకిస్తాను .ఈ సబ్బులో అనేక వేరియంట్స్ వచ్చినవి ఏరకమైనా ఒకటి కొంటె ఇంకో రకం ఫ్రీ అని చెప్పాడు .

సోప్ కవర్ పై దోమ బొమ్మ తో వున్నా సబ్బు ఒరిజినల్ దోమల సోప్ నట .దీన్ని పెట్టి మీ పక్కబట్టలు ఉతుక్కుకుని పక్కలు వేసుకుంటే నెల రోజులవరకూ మీ బెడ్డురూమ్ లోకి దోమ రాదు. ఈ సోపుతో ఉతికిన బట్టలు మీ వంటి మీద ఉన్నంత సేపూ దోమ మీ జోలికి రాదు .

మీరే దోమల పాలిట అల్ అవుట్ లాగా వుంటారు . ఇదేసబ్బుతో స్నానం చేస్తే   వచ్చే నురగ ప్లస్ మీ వంటి వాసనకు ఎట్రాక్ట్ అయిన దోమలు ఆ నీటిలో స్నానికి దిగి , ఆ నురగలో పడి చచ్చివూరుకుంటాయి. బాత్ రూమ్ నీళ్లతో పాటు డ్రైనేజీ లోకి పోతయి.

కొంచెం చవకలో ఇంకో సబ్బున్నది. దీన్ని నీళ్లలో గిలకొట్టి సబ్బు నీళ్లు చేసి దాన్ని బెడ్ కింద పోసుకుంటే   గదిలోకి దోమన్నదే రాదు .

కొంచెము హెచ్చుధరలో ముల్టీ పర్పస్ అని ఇంకో సబ్బున్నది . అది రుద్దుకుంటే మీ వాసన నచ్చక దోమ, ఈగ , బూద్దింకే , నల్లి 24 గంటల పాటు మీ జోలికి రావు .

చిన్న పిల్లలకోసం కూడా ఇంకో సబ్బున్నది - నాలుగంగుళాల మనిషి బొమ్మ లా ఉంటుంది. దాన్ని పిల్లల పక్కలో పెట్టి పడుకో బెడితే దోమ పిల్లలని బదులు ఆ సబ్బుని కుట్టి, రక్తం బదులు ఆ సబ్బులో వుండే జెల్ఏ రుచిగా ఉందనుకుంటా తాగి వెళ్లి పోతుంది .

ఈ దోమల సబ్బుల్లో ఎదో ఒక సబ్బు కొని వాడి మీ ఫీడ్ బ్యాక్ ఏమిటో కామెంట్ లో పెట్టండి . మీ పేరున ఏదన్నా గిఫ్ట్ వస్తే మీకు చెపుతాను.

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

3. ముదురు బెండకాయ కాదు   **18-05-26**

ఒకానొక భార్యా భర్తల మధ్య ఎదో తేడా వచ్చింది . ఆ తేడా ఏమిటో సరిచేసి భార్యా భర్తలను కల్పమని - పిల్లాడి తరుఫువారు నన్ను నియమించుకున్నారు .నేను మీ పిల్ల తల్లి తండ్రులతో మాట్లాడి "పిల్లని కాపురానికి పంపండి .ఏదన్నా ఉంటే పెద్దలము మేమున్నాము సరిదిద్దు తాము " అని చెప్పాము .
అప్పుడు పిల్ల తల్లి వచ్చి " ఆ అబ్బాయి - కొంచెము ముదురు బెండకాయ - " అని పెళ్లప్పుడే అనుకున్నాము . అదే నిజమైంది . మా అమ్మాయి కి ఇంకో పెళ్లి చేస్తాము " అన్నది .
"నువ్వేమంటావమ్మా ?" అని అడిగాను ఆ పిల్లని. ఆ పిల్ల ఎంతో నిర్మొహమాటంగా " అమ్మా నేను నీకేమి చెప్పాను. నువ్వేమి చెపుతున్నావు? అతడు ముదురు బెండకాయ కాదు రబ్బరు బెండకాయ అని చెప్పానా లేదా ? మధ్యలో ఈయనేమి చేస్తాడు . పొమ్మను” అనింది.

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

2.శివుని రూపాలు - సూర్యుని రూపాలు **17-05-26**

వాక్కు అనే దానికి గల శక్తిని వివరించుతూ ఋగ్వేదము కొన్ని భావనలు వెలి బుచ్చింది . ఈ భావన ల ఆధారంగా రుద్రుడు మరియూ సూర్యుడు అనేక రూపాలతో అర్చింపబడినారని తెలుస్తుంది .

వాక్కు అనునది ఏకాదశ రుద్రుల తోనూ , అనగా శివుని యొక్క 11 రూపాలతోనూ , ఎనమండుగురు వసువులతోనూ { వసువులు అంటే దేవతల భృత్యులు } 12 ఐన సూర్యుని రూపాలతోనూ, ఇంద్రునితోనూ అగ్ని తోనూ కలిసి సంచరిస్తూ ఉంటుంది .

{ అనగా వాక్కుకు వున్న సెక్తి పట్టి రుద్రుడు సూర్యుడు వాక్కుతో స్నేహాన్ని కోరుకుంటున్నారు అనీ లేదా వాక్కు యొక్క స్నేహాన్ని అంగీకరిస్తున్నారు అన్నట్లు .} ఒక సీఎం నో, పీఎం నో మీ స్నేహం కోరుకోవాలంటే మీతో కలిసి సంచరించాలంటే - మీకు ధనం కాక వాక్ శెక్తి తప్పక ఉండాలి ఇప్పటికీ కూడా వాక్ శెక్తి కలిగిన వారిసే రాజకీయ నాయకులు తమ అనుమాయిలుగా ప్రోత్సహిస్తూ ఉండటం మనము చూడవచ్చు } . వాక్ శెక్తి ఉన్న వారిసే పురుషులు తమ సమ స్థాయి కలిగిన మనుషులుగా భవిస్తూ వుంటారు } {మాట దేముని యొక్క స్నేహితుడు కాబట్టి , దేవతలు మానవుల మీద చూపే ప్రభావాన్ని మాట కూడా చూపుతుంది అని కూడా ..}

ఇచ్చే వెలుగు వేడిమి మరియూ శక్తీ ఆధారంగా సూర్యుడు 12 రూపాలు గా పేర్కొన బడ్డాడు . ఈ 12 పట్టి ఏ సాలుకు 12 మాసాలు అని నిర్ణయం జరిగింది.

మొదటి – రుద్రుని రూపాలు 11. వీరిని ఏకా దశ రుద్రులు అంటారు . మార్కండేయ పురాణం ప్రకారం రుద్రుడికి 8 మంది భార్యలు. వారు: సువర్చల, ఉమ, వికేశి, స్వధ, స్వాహా, దిక్, దీక్ష, మరియు రోహిణి.. ఇట్లా కాక ఈ 11 మంది రుద్రులకు 11 మంది భార్యలుగా వున్నట్లుగా మరొక వివరణ వున్నది . రుద్రుని భార్యలను అందరినీ గురించి చెప్ప దలిచినపుడు వారిని రుద్రాణులు అంటారు .

1. కాపాలి - పుర్రెను చేతిలో ధరించిన శివుడు. భార్య పేరు కలపాలి లేదా కర్పగాంబల్ (Karpagambal) లేదా కర్పగం . కర్పగం అనగా కోరిన వరాలను ఇచ్చే వృక్షము అని .

2. పింగళ- అగ్నిలోకి శక్తిని ప్రవేశ పెట్టే వాడు - మనము చేసే ప్రతి పనిలోకి శక్తిని ప్రవేశ పెట్టె వాడు .భార్య (శక్తి): పింగళీ దేవి (Pingali Devi) .మనము ఒక రాయిని విసిరి వేస్తే దానిలోకి ప్రయాణించే సెక్తిని ప్రెవేశ పెట్టిన వాడు పింగళు డు అని పోల్చుకోవచ్చు } పింగాళీ దేవి అనగా ఎక్కడనైనా సరే స్వయంభూ గా వెలసిన పార్వతి రూపము .

3. భీమా { భీమ శకరం} సృష్టి యొక్క నియమాలను అమలు పరిచే వాడు భార్య పేరు దిశ (దిక్కులు) కొన్ని పురాణాల ప్రకారం ఈమె పార్వతీ దేవి యొక్క అంశగా పేర్కొంటారు .

4. విరూపాక్ష - అందరికన్నా భిన్నమైన కన్నులు - భిన్నమైన ద్రుష్టి కాలవాడు . విరూపాక్షుని (శివుని) భార్య పంపా దేవి . ఈమెను పాంబికఅని కూడా అంటారు . నదులకు అవి కోల్పోయిన సెక్తిని తిరిగి ఇస్తూ ఉంటుంది .

5. విలోహిత - ఎఱ్ఱని రంగులో ఉంటాడు . శక్తీ ఓ దానినుండి మరోదానికి ప్రవహించే దానికి అధిపతి గా ఉంటాడు .విలోహిత రుద్రుని భార్య నీయుత దేవి (Neeyut Devi) ఈమె రుద్రునికి శక్తిని ఇస్తూ ఉంటుంది.
6. శాస్త్ర - సృష్టికి ధర్మాలను నిర్ణయించుతాడు . ఇద్దరు భార్యలు -పూర్ణ మరియు పుష్కల . పుష్కల శివునిలో వున్నా శక్తికి రూపం.
7. అజపాద - అంటే ఎవ్వరికీ సంతానము కాని వాడు.అజపాదుని భార్య ఈలా దేవి . ఈమె శివుని లోని ఓక శెక్తిని ఇంకో శెక్తి రూపంలోకి మారుస్తూ ఉంటుంది .
8. అహిర్బుధ్న్యుడు (సర్ప రూపంలో ఉండే రుద్రుడు) ఆహిర్బుదాన్య {Ahirbudhnya} జీవులలోని వెన్నుపూస - దానిలో దాగివున్న శక్తికి మూలము ఐన వాడు .భార్య 'యానీ' (అంబికా, ఈరావతి, లేదా సుధా వంటి రుద్రాణి భేదాలలో ఈమె ఒకరు ఒకరిగా) చెప్పబడింది
9. శంభు - సుఖ సంతోషాలను ప్రసాదించే వాడు .శంభుడి (శివుడి) భార్య పార్వతీ దేవి.
10.భవుడు - ఈ సృష్టికి మూలమైన వాడు . భార్య సువర్చల. ఈమె శివునిలో వున్నా యోగసెక్తి , మరియూ తేజస్సు యొక్క రూపము .
11. చండ - సృష్టి ధర్మాలను నిర్ధాక్షిణ్యంగా అమలు జరిపే వాడు . చండుడు దేముళ్ళు కోరుకున్న ఫలితాలను రాబట్టటానికి గానూ సృష్టి ధర్మాలను అమలు పరుచు తాడు . భార్య మాతా కౌమారి (ఈవిడే కన్య కౌమారి }. శివుడు ధ్వంసం చేసిన దానిలోని సెక్తిని తిరిగి విశ్వము లోకి పంపుతుంది .
పై విషయాల వాల్ల వేదసంకలన కర్తలు శివునికి అనేక రూపాలు ఇచ్చారు అనియే కాక సెక్తిని బహువిధాలుగా అర్ధం చేసుకున్నారు అనికూడా తెలుస్తుంది .

వసువులు 8 మంది: 1. ధర { భూమి } 2. ధ్రువ { ధ్రువ నక్షత్రం } 3. ,చంద్రుడు (Moon),4. అంతరిక్షము 5. అనిలా {గాలి } 6. అనలా { అగ్ని } , 7. ప్రత్యూష { ఉదయకాలము 8. ప్రభాస { వెలుగు } అని ఎనిమిదిమంది వసువులు వీరు సదా , సృష్టికర్త సేవలో ఉండే భృత్యులు .
సూర్యులు 12 మంది .ఒక్కొక్కరు ఒక్కో రకపు స్వభావము /సెక్తి ని కలిగి 12 తెలుగు నెలలకు కారకులు గా వున్నారు .
1. ధాత అనగా సృష్టికర్త – చైత్ర మాసం 2.మిత్ర - అనగా స్నేహం, ఒప్పందాలకు అధిపతి - జ్యేష్ఠ మాసం 3. ఆర్యమ (Aryaman) - సౌరశక్తి, కి అధిపతి . వైశాఖ మాసం 4. శక్ర(Sakra) - అనగా ఇంద్రుడు, శక్తికి అధిపతి. శ్రావణ మాసం 5. వరుణ (Varuna) - జలాశయాల అధిపతి, ధర్మ రక్షకుడు ఆషాఢ మాసం 6. అంశ (Amsa / Amshuman) - విడదీయరాని భాగాలకు అధిపతి - మార్గశిర మాసం 7. భగ (Bhaga) - సౌభాగ్యానికి అధిపతి-పుష్య మాసం 8. పూష (Pushan) - పోషణ, ఆహారానికి అధిపతి- మాఘ మాసం 9.సవిత్రు (Savitr) - జీవ శక్తి, ప్రేరణ- భాద్రపద మాసం 10. త్వష్ట (Tvashta) - శిల్పి, సృష్టికి మూలం- ఆశ్వయుజ మాసం 11. విష్ణు (Vishnu) - వామన రూపంలో, రక్షకుడు-

కార్తీక మాసం 12. వివస్వాన్ (Vivaswan / Surya) - సూర్య భగవానుడు – భాద్రపద మాసం
ఇక్కడ కూడా సూర్యుని రూపాలు 12 అని ఏ కాక సూర్యుని నుండి లభించేవి అనేకం అని చెపుతున్నట్లు అర్ధం చేసుకోవాలి .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీరామ కృష్ణ అఫ్ అమరావతి

1. "మేనమామల ఇల్లు" 15-05-26

ఎదో ఒక పండగొచ్చిందని సెలవిచ్చారు– ఆఫీసుకు . తోలుతున్న బులెట్ బండిని రోడ్డు పక్కరోడ్డు లోకి ,ఆ తరువాత దానికి ఇంకా పక్క రోడ్ లోకి , చివరికి ఒక డొంక రోడ్ లోకి పోనిచ్చాను .

అప్పుడు ఓ చిన్న పల్లెటూరు - ఆవూరికి అనుకున్న చెరువు , ఆ చెరువు కట్ట మీద కట్టిన ఒక పెద్ద పెంకుటిల్లు కనపడింది ." మేనమామల ఇల్లు " అనే ఓ పెద్ద ఆర్చీ బోర్డు ఆ ఇంటి గేటు స్తంభాల మీద వుంది .

మీరో నేనో తొందరపడి ఎదో ఎదో అనుకోవటానికి వీలు లేకుండా వాకిటి ముందు కళాపీ చల్లి ముగ్గులు పెట్టి వున్నాయి . గడపలకు పసుపూ కుంకాలు , గుమ్మాలకు మామిడి ఆకులూ-ఇంటిముందు వేసిన తాటాకుల పందిరి గుంజలకు కొబ్బరి మట్టలు కట్టారు . ఇంట్లో వారు అతిధులను ఆహ్వానిస్తున్నారని , ఈ ఇంటిని పరమ పవిత్రంగా చూడాలని ఎవరికైనా తోచే విధంగా ఆ ఇల్లు వుంది .

నేను లోపలి కి బండి నడిపి స్టాండ్ వేస్తుండగా - తలుపు చాటునుండి ఓ పద్మనేత్రి నన్ను చూసి " అమ్మా "అని లోపలికి పరిగెత్తింది . లోపలినుండి ఎవరో ఒకామె బయటికి వచ్చి " ఎన్నాళకు చూసా నయ్యా ? బొత్తిగా మీ మేనమామల ఇండ్లు మరిచి పోయినట్లున్నావు " అని నా చేతిలోని హెల్మెట్ అందుకుంది .ఆమె ఈ ఇల్లు నా మేనమామల ఇల్లు అని చెప్పటానికి తగ్గ యాక్టు చేస్తున్నది. అంటే ఈమె నా మేనత్త రోల్ వేస్తున్నదని నాకు తట్టింది . ఇట్లా అయితే ఇందాకటి పద్మ నేత్రి నా మరదలి రోల్ వేస్తున్నట్లు కావచ్చు అని తోచి గుండె పిటపిటలాడింది.

ఇంతలో నా మేనమామల రోల్ వేస్తున్న నలుగురు బీమన్నలు వచ్చి నన్ను పలకరించి, మర్యాదచేసి ఓ నులక మంచం మీద కోచో పెట్టారు . నేను అడిగిన కొద్దీ వారు చెప్పారు . అది మీకు చెబుతాను .

ఈ ఊరిలోని ఈ ఇల్లు అకస్మాత్తుగా ఎదో ఒక పండగకు ముందు రోజున తెరుస్తారు. మేన మరదలు లేదే ఆమెతో సరదాలు లేవే అని ఫీల్ అయ్యే అబ్బాయిలు ఇక్కడ గెస్టులుగా ఉండొచ్చు . మేనా బావ లేడే - జీవితం లో సరదా లేదే అని ఫీల్ అయ్యే అమ్మాయిలు స్వచ్ఛందం గా ఇక్కడకు వచ్చి . మరదలు రోల్ వేయొచ్చు ట . దేనికైనా "అవైలబిలిటీ అఫ్ సీట్స్" ఏ ముఖ్యము ట కానీ దేనిలోనూ డబ్బు ప్రమేయము లేదట . డబ్బు ప్రమేయం లేదు కాబట్టి ఇక్కడ ఏ అనైతికతకు వీలు లేదన్నట్లు అని కూడా వివరించారు .

భావలు మరదలితో ఎంత వరకూ ఉండాలో అంత వరకే ఉండాలి అని - లేక పోతే కోపమూర్తి ఐన పెద్ద మేనమామ తక్షణం జోక్యం చేసుకొని తల పగిలేట్లు కొట్టి, కోదండం తీయిస్తాడని కూడా చెప్పారు . ఇక్కడ మరదలి రోల్ వేసే వాళ్ళు డీసెంట్ అండ్ ఎడ్యుకేటెడ్ అమ్మాయిలు .వీళ్లకు స్నేహితురాళ్ళుగా , పని మనుషులుగా, వంట మనుషులుగా రోల్ వేసే అమ్మాయిలు అందరూ ఈ ఇంట్లోనే వుంటారు . ఏది ఏమైనా ఈ ఇంట్లోకి ఒక్క పండగకి నలుగురిని మించి అబ్బాయిలను రానివ్వరు . అబ్బాయిలకు తగ్గ సంఖ్యలో అమ్మాయిలు రాక పోతే అబ్బాయిలు మరదళ్ల కోసం తన్నుకు చావాలి అన్నారు .

నా అదృష్టం కొద్దీ ఇప్పుడు ఈ మేనమామల ఇంటికి నాలుగో గెస్టు ను. నా తరువాత గేట్లు మూసి వేశారు . అట్లాగే మరదళ్ల రోల్ వేయటానికి కూడా నలుగురు యంగ్ డీసెంట్ అమ్మాయిలు వచ్చి ఈ ఇంట్లో వున్నారు అని అందువల్ల నాకు మరదలి కొరత లేదని కూడా చెప్పారు .

ఇంతలో ఎవరో ఒకమ్మాయి తలుపు ట్ చాటు నుండి చూస్తూ ఉంటే " హాయ్ " అని చెయ్యూపాను ఏమవుతుందో చూద్దామని .

ఆపిల్ల బయటికొచ్చి " నన్ను మర్చి పోయావేమో అనుకున్నా బావా " అన్నది. అంటే ఆమె నా మరదలుగా ఉండటానికి డిసైడు అయ్యింది అనేకదా ?
ఇహ ఆమె నన్ను కాఫీతాగుతావా? టీ తాగుతావా? అని అడిగింది . ఏదన్న తింటావా అంది. నేను వండితే తింటావా ?నేను మీ అమ్మలా - మా అత్తలా వండలేనేమో ? అన్నది .
వండు అనగానే పులిహోర గారెలు సేమ్యాలు వండుతాను అంది .పిండి రుబ్బేటప్పుడు , చెమట చుక్కలతో నిండిన నా అందం చూడు అంది . అన్నట్లే చెమటలు కారుస్తూ గారెలు వండింది కూడా. రాత్రి ఎని మిదింటికి మా మేనత్త కేరెక్టార్ వేసేటి ఆమె వచ్చి " వూరికే ఆలా బొమ్మలల్లె కూచోక పోతే అలా సినిమాకు పోలేరా ? అన్నది . సినిమాకు పోవాల్సి వస్తుందని మేము

ఊసులాడుకుంటూ కూచున్నాము . అది పెద్ద తప్పయింది . .రాత్రి పదింటి వేళ మా పెద్ద మేన మామ వచ్చి "మాట్లాడుకుంది చాలు ఇక పడుకోండి" అని హెచ్చరించి వెళ్ళాడు . "మెలుకుతూ వుండు . మళ్ళా వస్తాను " అని ఆ మరదలు వెళ్లి పోయింది .

జీవితానికి ఇట్లాంటి ఎక్సపీరియన్సు ఒకటి చాలు. .తనతో కాంటాక్ట్ అవటానికి ఆమె ఫోను నెంబర్ ఇమ్మని అడిగాను . " నాన్నను అడుగు " అని ఆమె అంది ." నేను ఆయన్ని అయన పిల్ల ఫోను నెంబర్ ని అడిగితే ఆయన " నా పిల్లని నీకిచ్చేదే లేదు . మీ నాన్న నన్ను అనరాని మాటలన్నాడు. న చెల్లికి నరకం చూపించాడు . అదంతా మీకు తెలియదు" "అని నా మీద ఇంతెత్తున ఎగిరాడు .ఎగిరి గది తలుపులుధడాలున మూసి చక్క పోయాడు . మేనమామ బారిన పడి విడిపోయిన భావా మరదలు లాగా మేము విరహంతో విడిపోయాం అని నేను అనుకున్నాను ." అంతే " అని ఆమె కూడా అంటుందో లేదో తెలీదు. .....
మరదలు అంటే అంతే ఇంతే కదా , అందీ అందని మామిడి పండు అనుకుంటూ నిద్రలోకి జారుకున్నాను .

నిద్ర లేచి చూద్దును కదా నేను నా కాళ్ళు చేతులు బాగా కట్టేసి నన్ను ఉయ్యాల వేలాడేసినట్లు మామిడి చెట్టుకు అడ్డంగా వేలాడేసారని తెలుసుకున్నాను .బాగా ఫ్యాసు వస్తున్నాయి ఇట్లాగే కానించేద్దామా ? కానించే ముందు , కింద ఏముందో ఏమో చూద్దామని కిందకు చూసాను . నా కింద ఓ కుర్చీ వేసుకొని నా మరదలు కూచొని వుంది . ఇప్పుడు ఫ్యాసు ను ఏమి చేయటం రా దేవా అనుకున్నాను .తరువాత ఇం కొంచం పరిశీలనగా చూసికుర్చీలో కూచుని వున్నా నా మరదలు నెత్తిన జుట్టుతోనూ , చెవులకు బుట్టలతోనూ , వంటి మీద పట్టు లంగా జాకెట్ తో వున్నా అస్థిపంజరం అని తెలుసుకున్నాను .
మీకు నా అనుభవం మీద ఏదన్నా సానుభూతి ఉంటే , నాను దా ఫ్యాసు పోసుకున్న సంగతులు ఏవీ అడగకండి . దారిన పోయే వారు కట్లు విప్పి కిందకు దింపారు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కల్పిత కథ .